వాణీనిలయం

'విద్య యొసగును వినయము'

వినయాన్ని ఒసగినా ఒసక్కపోయినా, విద్య యొసగును ఉద్యోగము—తద్వారా భోజనమున్ : అందుకు జాతకబలం కాస్త బాగుండాలి పైన 'మన' వాడంటూ ఒకడుండాలి . . అంతే.

సదరు విద్య—ప్రాథమికం నుండి బహుళార్థ సాధకం దాక కోటి రకాలు. ఆ కోటిలో ఒక్కటి మామూలు ఎసెసెల్సీ మార్కు విద్య ఈ విద్యను పంచిపెట్టడంలో జిల్లాకెల్లా మొట్టమొదటిది 'వాణీ నిలయం'

అది చిత్తూరుజిల్లా; ఆ బడి కుమారస్వామి గారిది.

కీర్తిశేషులైన తమ తండ్రి రామశేషయ్యగారు ఒకానొక విజయదశమి పూట వీథిబడిగా ప్రారంభించినదానిని మందరగిరి కుమారరాజావారి ప్రోత్సాహంతో, ఇంకా అటువంటి ధన పెద్దల ఇదితో పాతికేళ్ల వ్యవధిలో ఇంత ముందుకు తెచ్చిన కార్యశూరుడు కుమారస్వామిగారు.

గోచిపోసి కట్టిన దోవతి, మెడదాక బొత్తాలు వేసుకున్న కోటు, ఆ కోటు అంచుల క్రిందుగా తొంగిచూస్తున్న ఇద్దరు చొక్కా, సన్నటి జరీఅంచు ఉత్తరీయం, పెద్ద తలపాగా, మూడో కన్నులా ఉన్న కుంకుమబొట్టు, దాని వెనుక సన్నగా మెరుస్తున్న గంధపు రేఖలు, ఘట్టి
శరీరం, ఇంకా గట్టి స్వరం, చేతిత
బాటు పాత్రం ...... కుమారస్వామి
వాహనం మినహా అచ్చం
ఉంటారు.

.... అది వేసంగి సెలవులయి
కాలం .... అయిదేళ్లు దాటిన
(కొండొకచో తల్లులూ) సినిమా
క్యాలూ మానేసి — పారశాలల
క్రమాన నిల్చుని ఉసూరుమంటు

పాసయిన పిల్లలు, ఫెయిలయి
పుస్తకాలు, నోటీసుబోర్డు, అది

బెత్తం, దానితో
రం టే—నెమలి
దేవసేనాపతిలాగే

ండుఖు తెరిచిన
ల్లలో తండ్రులు
ళ్యాలూ, బస్టాపు
రణాలలో వరుస
కాలం
పిల్లలు, కొత్త
న్ను, జీతాలు,

ఇంటర్వ్యూలు ... వాణీ నిలయంలో దేవేంద్రుడి వళి వార్షికోత్సవం దినంలా ఉంది

ఇంత గందరగోళం మధ్య — రాసక్రీడలో కృష్ణుడిలా అక్కడ తానై, ఇక్కడ తానై, ఎక్కడ చూచినను తానేఅయి, తమ పాఠశాలను గరిమనాభి తప్పకుండా నడిపిస్తున్నారు కుమారస్వామి ఆరోజు ఆయన కార్యక్రమంలో ఒక ఇంటర్వ్యూ ఉండింది. హైదరాబాదునుండి నలుగురు బి ఇ డీలు వస్తున్నారు వారిలో ఒకరిని ఎన్నుకోవాలి నాలుగో ఫారం 'బి' సెక్షను డిసెంబరు నుండి టీచరు లేకుండానే జరిగింది

* * * *

"ఊ. చెప్పవోయ్ ఇక్కడినుండి రామారావుపేట కెలా వెళ్తావ్ ?"

జవాబు చెప్పలేక రెండో బి ఇడి బ్లింకుతుండగా ఇంకోసారి "ఊ..." అన్నారు కుమారస్వామి

సమాధానమివ్వ యత్నించాడు—ఉద్యోగ తుభిత షించిన యువకుడు

"మరి మరి ఇక్కడనుండి కుడిప్రక్క తిరిగి తిన్నగా వెళ్లి .. అక్కడినుండేమో తూర్పుగా వెళ్లి మళ్లీ పడమరగా వచ్చి వచ్చి .. వచ్చి ... "

"—వచ్చి దక్షిణ దిశగా కళ్ళు మూసుకుని నడిస్తే 'రైల్వేస్టేషన్' అంటూ ఒకటి కన్పిస్తుంది అందు లోపలికి వెళితే బుకింగ్ ఆఫీసూ, 'ప్లాట్‌ఫారమూ అని రెండుంటాయి మొదటిదానిలో టిక్కట్టు పుచ్చుకుని రెండోదాని మీద నిల్చుంటే రైలుబండి వస్తుంది దాన్నెక్కి కూచుంటే మీవూరు వస్తుంది " అని ముగించారు కుమారస్వామి

అసలు ఇతిహాసం ఏమిటంటే — ఈ రెండో కుర్రవాడు ఉద్యోగార్థం హైదరాబాదు నుండి వస్తూ వస్తూ వో మహారాజశ్రీ నుండి ఉత్తరం పట్టుకొచ్చాడు ఆ ఉత్తరంలో 'ఏమివాయ్ కుమారస్వామీ ఈ ఉద్యోగం ఈ అబ్బాయి కివ్వాలన్మీ'—అన్నట్టుగా రాశారు దాని రచయిత .. ఈ లేఖారాజాన్ని కుమారస్వామిగారి టేబిల్‌మీదకు గిరవాటేసి కాళ్లాడిస్తూ కూచున్నాడా కుర్రవాడు. దాంతో ఆయనకు ఒళ్లు మండింది రామారావుపేట వివరా లడిగారు ఆ వూళ్లో అలాటి పేట లేదు

ఇహ మొదటి అభ్యర్థి — ఆ వూరివీ, బడి వాటాన్నీ, అన్నిటికన్నా మిన్నగా పులిలా కన్పించిన హెడ్‌మాస్టర్నీ, చూసి — తన కిక్కడ ఉద్యోగం వెయ్యాలని లేదని చెప్పేసి వెళ్లిపోయాడు

"వెంకయ్యా! ఆ మూడో ఆయన్ని పిలువు"

ఉత్తరం తెచ్చిన కుర్రవాడు నీళ్లు నములుతూ బయటి కడుగు వెయ్యబోగా — "అబ్బాయ్ " అని పిలిచారు కుమారస్వామి "ఇదుగో నువ్వు పట్టుకొచ్చిన ఉత్తరం " అంటూ దానిని అందిచ్చారు

"మూడో ఆయన ! మూడో ఆయనా ! ... మూడో ఆయనోయ్ !" అని వరండాలో నిలబడి ఘోరుమని అరిచాడు వెంకయ్య — మూడో, నాలుగో ఆయనలు రెండూ తన మోచేతికిందే బెంచిమీద కూచుని ఉన్నాయన్న విషయం మరిచిపోయి.

వెంకయ్య తాలూకు శబ్దతరంగాల కద్దంగా రెండు చెవుల్లోనూ వేళ్లేట్టుకుని లోపలికి వడిచాడు మూడో ఆయన అదే విశ్వనాథం—

కుమారస్వామిగారు అతడిని చూశారు "పూ ... తీసెయ్యి ." అన్నారు ఆమాటే మళ్ళీ అన్నారు.

"వెంకయ్యా !"

"అయ్ !"

"ఈ అయ్యగారి చెవుల్లో వేళ్ళు తీసేయించు"

"చిత్తం "

వెంకయ్య సాయంపట్టేలోపుగా — తన దేహ నిర్మాణంలో ఏదో అపసవ్యంగా ఉన్నట్టు తోచిన విశ్వనాథం — తన చేతివేళ్లను చెవుల్లో నుండి పంట్లాం జేబుల్లోకి బదిలీచేసి . "మీరేదో .. అన్నట్టున్నారే " అన్నాడు

"కూచో నాయనా !" అన్నారు కుమారస్వామి

తాను కూర్చోవడంవల్ల ఆ కుర్చీ కేదో అనవసరమయిన ఘనత వాటిల్లిపోతున్నట్టు, దాని చివరను కూర్చున్నాడు విశ్వనాథం

"నీపేరు విశ్వనాథం కదూ .. ఏం చదువుకున్నావు బాబూ "

"ఎం ఎస్‌సీ—బి ఇడి "

"అలాగా .. వరయితే 'టైం స్పేస్ కంటిన్యువస్' అని ఈమధ్య ఎక్కడో చదివానోయ్ అలా అంటే ఏమిటో కాస్త చెబుతావా ?"

"హు .. హూ ." అని దగ్గి టైని సర్దుకుని—"టైం ఎండ్ స్పేస్ . ! హహ్హా ! హెచ్ జి వెల్స్ అన్న సుప్రసిద్ధ బ్రిటిష్ మంత్రి మొన్నోచోట మాట్లాడుతూ హు హు హూ . నాకు రెండు మంచీళ్లిప్పించండి మేష్టారూ ... " అన్నాడు విశ్వనాథం

"వెంకయ్యా ! అయ్యగారికో గ్లాసెడు నిమ్మరసం షట్టా అన్నట్టు విశ్వనాథం . ఈ— 'రెండు మంచినీళ్లు' అన్న వింత ప్రయోగం ఎలా పుట్టుకొచ్చిందో నని ఎపుడయినా ఆలోచించావా—"

"నేను ఇంటర్‌లో ఫ్రెంచి లాంగ్వేజ్ తీసుకున్నానండి ! .... బి. ఎస్‌సీలో మాకు తెలుగూ అప్పట్లేదూ .... "

"మరే .... "

నిమ్మరసం ఇగిరిపోయింది విశ్వనాథంలోకి

"మిస్టర్ విశ్వనాథం ! ఈ ఇంటర్వ్యూ ఫలితం మీకు పోస్టుద్వారా తెలుపగలం

"మరి మీకు టీచర్ తక్షణం కావాలని "

"ఇంటికి చేరేలోపుగా మా ఉత్తరం నీకు అందవచ్చు ."

"ఐస్సీ .. థాంక్ యూ . "

"వెంకయ్యా .. అన్నట్టు విశ్వనాథం ! మా ఉత్తరాన్ని మామూలు ఇంగ్లీషులో రాస్తే చాలనుకుంటాను లేక ఫ్రెంచి తర్జుమాతో పంపమన్నావా ? .... " అని అతి వినయంగా అడిగారు కుమారస్వామి.

విశ్వనాథం జవాబు ఆలోచించేలోపుగా నాలుగో ఆయన్ని ప్రవేశపెట్టాడు వెంకయ్య

గదిలోకి అడుగు పెడుతుండగానే ఆయన— కాశీపతి తన సర్టిఫికేట్లు వగైరా జాతకాన్ని సంచిలోంచి తీసి కుమారస్వామిగారి టేబిల్‌మీద పరిచేశాడు

"నే నిదివరకు ప్రైవేటు టీచరుగా ఆరేళ్ళు పనిచేశాను. ట్రెయినింగ్ తర్వాత వో పది నెలలు కావలి మిడిల్ స్కూలు టీచరుగా ఉన్నాను పోయిన సంవత్సరమే నాలుగో ఫారం గైడ్‌లు రెండు రాశాను "

"వోహో ! ... గైడ్‌లు రాశావా "

అవునండి ఆ గైడ్‌లు ఒక్కోటి ముప్పై వేల కాపీలు అమ్ముడుపోయాయి

"అబ్బా ! మరి అంత మంచి గైడ్‌లు రాయగలిగినవాడివి, కొన్ని చక్కటి పార్యగ్రంధాలు రాయవచ్చుగా . "

ఒకడు రోడ్డు వెంబడే పోతున్నాడు. ప్రక్కనే ఒక చెట్టుమీద ఒక కోతి మనీపర్సు పట్టుకొని చూస్తూవుంది. అతడు ఆ పర్సు ఎట్లయినా సంపాయించాలని అనుకొన్నాడు. ఇంతలో "టోపీల వర్తకుడు, కోతుల కథ" జ్ఞప్తికి వచ్చింది. వెంటనే అతడు తన వద్దఉన్న పర్సు దూరముగా విసరి, కోతికూడా దాని పర్సువిసిరి వేస్తుం దేమోనని చూస్తున్నాడు. తటాలున కోతి దిగివచ్చి ఆ పర్సునుకూడా ఎత్తుకొని చెట్టు ఎక్కింది

టి. హరినాథ్ (పుంగనూరు)

"వోస్ పాఠ్యగ్రంథాలా ... వాటిని అడ్డమయినవాడూ రాయవచ్చు ఆ ఇహ గైడ్స్ అంటారా, అవి రాయడానికి తెలివి కావాలండోయ్ తెలివి ..!! అంతేకాదు మరి రాప్పుమని వో పార్యగ్రంధం రాసిపారేసి పూర్కోవడానికి వీల్లేదుగా అక్కడినుండ అది బళ్లల్లో పార్యగ్రంధంగా ఎన్నిక కావాలంటే, వసుదేవుడిలా అన్నింటి కాళ్ళూ పట్టుకోవాలి ఆ . ."

తల ఆడించారు కుమారస్వామి . ఆ కుర్రవాడు కాస్త చప్పు డెక్కువ చేస్తాడు, అయినా ఫరవాలేదు కొంత 'ముడినరుకు' ఉంది, పనికొస్తాడు

"అయితే కాశీపతీ ! ఎపుడు జాయినవుతావూ ?

"ఈ క్షణం !"

"నువ్వు నాలుగో ఫారం తీసుకోవాలి ఆ వివరాలు చెబుతాను ... అన్నట్లు నువ్వు హొటల్లో దిగివుంటావేమో కదూ ?—"

"లేదండోయ్ ... బెడ్డింగ్‌ని స్టేషన్‌మాస్టర్ గదిలో ఉంచి, హొటల్‌లో భోజనం ముగించి "

"సరేలే—. నీకు వేరే గది అంటూ దొరికేదాకా మా యిట్లో వుండవచ్చు "

"హి హి హి ! కృతజ్ఞుడివి "

"దానికేం ఫరవాలేదు గాని కాస్త మా కమలతో సర్దుకుపోవాలి దానికి కొత్తవాళ్ళంటే తగని బిడియం . కొంత పరిచయ మయేదాక .. అంతేలే"

"వో!" అన్న కాశీపతి గుండె రొట్టెముక్కలా ఎగిరి ఆనందపు నేతిలో పడింది 'కమల . ! ఎంత కమనీయమైన పేరు క . మ ల'

ఇంతలో బయట కలకలం ఎక్కువైంది

"ఇంటరూ ఉంది—ఇంటరూ ! పెద్దయ్యగారికి తీరికలేదు—" లంటూ, 'క్యూ' లో నిల్చున్న తండ్రులనూ తద్ బాపతువారినీ గదమాయించేస్తూ— అవతల వరండాలో రాజ్యం ఏలుతున్నాడు వెంకయ్య.

'ఇంటరూ' అయిపోవడం పసిగట్టిన ఒకానొక ఆల్సేషియన్ జాతి తండ్రి ఒకే లంఘింపుతో హెడ్ మాస్టర్ గదిని సమీపించాడు రావణాసురుడికి నందీశ్వరు డిలా అడ్డుపడ్డాడు వెంకయ్య

"ఏందయ్యా . చెబుతుంటే నీగ్గాదూ ?"

వరండాలోని క్యూ ఎగిరిపోయింది ఆ సభ్యులందరూ ఈగది ముందు పోగయ్యారు. వెంకయ్య ఐసెన్‌హోవర్‌లా ఫోజుగా నిల్చుని అందరినీ క్యూలోకి రమ్మని దబాయిస్తున్నాడు వెంకయ్య గనుక ఆ క్షణాన బడి ఆవరణ దాటి బయటికి వస్తే చాలు, అతణ్ని అప్పడంలా ఒత్తేసి చిక్కటి ఆముదంలో వేయించేద్దామని వుంది కొందరికి.

ఈలోపుగా ఆ గుంపులోనే ఒకాయనకు హఠాత్తుగా సంఘసంస్కర్త అయిపోదామన్న బుద్ధి పుట్టింది

వెంటనే ఆ సంసం కంఠం సరిచేసుకున్నాడు. " సార్ సార్ . ఇంతసేపూ క్యూలో నిల్చున్నాము కదా కదా ? తీరా సమయం వచ్చేసరికి ఇలా ఇసుకముద్దలా అయి, ఒకరిలో ఒకరు ఇరుక్కుపోకుండా వరసగా నిల్చుంటే ఎంత బాగుంటుంది !!" అన్నాడు ఇటూ అటూ చూచాడు. కరతాళధ్వనులు కాదుగదా—కనబొమలైనా ఎగరలేదు—లేదు.

తొక్కిడి అలాగే ఉంది ఆ మూకనుండి బయటికి వచ్చాడు సం.సం

కొంత ఉద్రేకంతో ప్రశ్నించాడు : "అయ్యలారా ! ఇది మనకు తగదు ఉహూ తగదు! ఇలా గుంపు చేరడం నాగరికత కాదు—తెలిసిందా—నాగరికత కాదు .... మనమంతా స్వాతంత్ర్య భారతీయులం కామూ ? .... మనమంతా చదువుకోలేదూ !—" అంటూ వో పొడుగాటి, కళ్లజోడు ఆయన్ని చూశాడు

"మీ విషయం నాకు తెలీదు కానండీ, నేను మాత్రం ఎమ్మే పాసయాను" అన్నాడు పొకటో.

కొందరు గొల్లుమన్నారు.

ఇంతలో కాశీపతి నాలుగోఫారం టీచరు కాబోతున్న మోహంతో గది బయటికి వచ్చాడు ..

కాచుకున్నవారిని ఒక్కొక్కరుగా లోపలికి రమ్మన్నారు. కుమారస్వామి రెండు చేతులనూ అడ్డంగా జాచి ఇంచుమించు పాతిక జనాభాను సర్దుతున్నాడు వెంకయ్య అందులో ఒక సన్నపాటి ఆయన ఉసుక్కుమని వెంకయ్య చేతిక్రిందుగా జారిపోయి, హెడ్‌మాస్టర్ గదిలోకి వెళ్ళిపోయాడు

ఇది గమనించి వెంకయ్య నోరు తెరవబోయే సరికి, ఆ సన్నటి వ్యక్తి కుమారస్వామిగారి ఎదుట కుర్చీలో కూర్చుని, ఏవో కాగితాలు చూపిస్తూ నవ్వేస్తూ, మాట్లాడేస్తూ ఉండడం కన్పించింది.

" మరేమీ లేదుసార్ ! మీరు చాల—బోలెడు—మహా గొప్పవారని, మాంచి కృపానిధులని, పుంభావ సరస్వతులని నేను చిన్నప్పణ్ణుంచి నమ్మేవాణ్ణి సార్ ! ఇప్పటికీ నమ్ముతున్నాను సార్ .... ఆమాటే అందరికీ అహోరాత్రాలూ చెబుతుంటానుసార్. అయినా మా ఆదిశేషు ఉన్నాడు చూశారూ వో. మరే .... అన్నట్టు మీరు ఆదిశేషుని చూసి ఉండరేమో .... ఈసారి వాడి ఫోటో వోటి లాగించుకు వస్తాను .... ఈ ఆదిశేషు ఎప్పుడూ కూడా మనుష్ని సరీగా అర్థంచేసుకోలేడండి . . వాడంటాడూ మీమీది నా అభిప్రాయం శుద్ధ తప్పుట .... ఉత్త ఆత్మవంచన్ట ! చవలాయి ... వాడా మాట అన్నందుకు నా కెంత విపరీతమయిన కోపం వచ్చిందనీ .. గత పది పన్నెండేళ్ళబాటు నేను విదిల్చిన ముక్కు పొడుమంతా ఖచ్చితంగా వెనక్కిచ్చి మరీ మాట్లాడమని రంచన్‌గా చెప్పొచ్చానుసార్ ... వాడు అంతటితో వూరుకున్నాడా ? లేదు .. "కుమారస్వామి గారు నువ్వన్నంత మంచివారేమీ కాదు—తెలుసా ? చస్తే నీ కొడుక్కి ఆయన బళ్ళో సీటివ్వరు ... ఆ . ఆయనే గనుక మీ అబ్బాయికి సీటిస్తే నేను మున్నగా గుండు చేయించుకుని శాశ్వతంగా తిరుపతి కొండమీదే ఉండిపోతాను —" అని సవాలు చేశాడండి సవాలా !! మీ కీర్తికాంత ఆ దుశ్శాసనుడి నోటపడి అలా నలిగిపోతుంటే—ఎలా వూరుకోగలను చెప్పండి . . అంచేత అభిమానంకొద్దీ ఆ ఛాలెంజికి ఒప్పుకుని వచ్చానండి .. నా మట్టుకు నాకేమో మీరు మా అబ్బాయికి అయిదో ఫారంలో (కాంపొజిట్ లెక్కల్తో) సీటు యిచ్చినా ఇవ్వకపోయినా ఒక్కటే సుమండీ .... కాని ఈ పందెంలో గనుక నేను వోడిపోయానా శాశ్వతంగా కొండ మీదే ఉండిపోవాలి ఆనక నేను ఆనక . అది తల్చుకుంటేనే దుఃఖం వస్తుందిసార్ . తప్పకుండా ఈ పోటీలో నన్ను గెలిపించాలి సార్ ... నన్ను నేల నుంచినా, కొండెక్కించినా ఆ భారమంతా మీదేసార్ . ." అని రెండు చేతులూ జోడించి కూచున్నాడు సన్నపాటి ఆయన . . .

"ఇతడిని ఐక్యరాజ్యసమితికి పంపకపోవడం మన దేశానికే నష్టం .' అనుకున్న కుమారస్వామిగారు బయటికి నవ్వలేదు—, బయటికి వెళ్ళేటప్పుడు సన్నపాటి ఆయన నవ్వుకుంటూ వెళ్ళాడు

ఆసరికే—అటు నాలుగోఫారం బి సెక్షన్‌లో కాశీపతికి గుడ్లనీరు తెప్పిస్తున్నారు 'వాఫాబిసె' విద్యార్థులు

అటెండెన్స్ వేయడం దగ్గరే మొదలయింది కాశీపతిగారి మేష్టరుగిరీ

ఏడో ఎనిమిదో పేర్లు చదివాడు కాశీపతి.

"కమలాకర్ !"

"ప్రెజెంట్‌సార్ !" అని ఒకే స్థాయిలో మూడు గొంతుకలు వినిపించాయి. కాశీపతి తలెత్తి చూశాడు మళ్ళీ పిలిచాడు. మళ్ళీ పిలిచాడు. అదే జరిగింది

"అటెండెన్స్ చెబుతున్నప్పుడు లేచి నిల్చోవాలి " అన్నాడు

"ఎస్ సార్ !" అని అయిదుగురు నిల్చున్నారు.

"నీపే రేమిటి ?" అని మొదటి వరసలోని ఎర్రబ్బాయిని అడిగాడు.

"కమలాకర్ సార్ !"

"నీ పేరూ ?"

రాజధానిలో ఒక గొప్ప ఉద్యోగానికి దరఖాస్తు పెట్టి పలుకుబడిగలవారిచే సిఫారసులు చేయించుకొన్నా మీదట ఆ ఉద్యోగాన్ని సంపాదించాడొకడు.

కొన్ని సంవత్సరాల తర్వాత, తన పాత అడ్రసునుండి రీడైరెక్టు చేయబడి, వచ్చిందొక కవరు అతనికి. అందులో తను మునుపు ఉద్యోగానికి పెట్టిన దరఖాస్తు వెనుకవైపున "మీకీ ఉద్యోగానికి తగిన అర్హతలు లేనందున దరఖాస్తును తిరస్కరించడమైనదని తెలుపుటకు విచారించుచున్నాను" అని వ్రాయబడి ఉంది.

మరొక విశేషమేమిటంటే ఆ వ్రాత క్రింది సంతకం అతనిదే!

పట్నం వెంకటకృష్ణయ్య (గుంటూరు)

"కమలాకరండి !" అన్నాడు మూడో వరసలోని నొక్కుజుత్తబ్బాయి ఆఖరు వరుసలో ఇద్దరూ, నీలం స్వెట్టరొకడూ కూడా కమలాకర్లమే నన్నారు

అటెండెన్స్ రిజిస్టర్‌ను 'అ' నుండి 'క్ష' దాకా చూచారు కమలాకర్ ఒక్కడే ఉన్నాడు కాశీపతికి ఏడుపొచ్చింది

"నాతో ఆటలాడితే ఛావగొడ్తాను—తెలిసిందా ?" అని ఉరిమాడు.

"తెలిసింది సార్ !" అంది ఆ తరగతి నోరు తెరవకుండానే

"ఈ తరగతిలో కమలాకర్‌లు కానివాళ్ళందరూ నిలబడండి !" లెక్కపెట్టాడు ముప్పై రెండు మంది నిల్చున్నారు వాళ్ళతో ఇందాకటి అయిదు గురిని కలిపితే ముప్పై ఏడుగురే అయ్యారు. రిజిస్టర్ ప్రకారం నలభై ఇద్ద రున్నారు అంటే అయిదుగురు రాలేదన్నమాట.

"ఇహ అటెండెన్స్ అయిపోయింది .... " అని గంభీరంగా ప్రకటించేశాడు కాశీపతి. ఇంకా సేపుంటే 'ఎందరో మహానుభావులు' పాట వచ్చేసేట్టుంది 'వెధవలు . అగ్గిరాముల్లా ఉన్నారు .... అయినా అయిదుగురు కమలాకర్లా ... ఎంత పొగరూ ! ... అసలేదో నకలేదో తాపీగా కనుక్కోవాలి. వీపు వాచిపోయేట్టు చింతబరికెతో అంటించాలి ... కమలాకర్ . . ఏ మ్మంచిపేరో . ... ఇంతకూ హెడ్‌మేష్టరుగారి కూతురి వయసేవిటో ? ఇరవై ఉండునా . .. నోపు . వుండనోవు .... వివాహం అయివుండునా . . అబ్బే ఉండదు .... వివాహం అయివుంటే హాయిగా మొగుడితో ఉండాలిగా .. లేపోతే మొగుడు మిలిటరీ యేమో . . ఛా .... పసిడిమొగ్గలాటి కన్య మీద ఈ వూహాగానమేవిటి ? .. ఏదయితేనేం బుచ్చమ్మ కాకపోతే సరి .... ఆవిడపేరూ కమలేన్ట .... కమల అనేసరికి గుర్తుకు వస్తుంది ... ఏందమ్మా ఆ పద్యం ..... కమలాప్తుని కిరణము సోకిన కిరణము సో—వో—కి—నా కిరణము సో—వో—వో—కి—నా ... కిరణము కోకిన . .. కిరణము కోసిన .... వెధవ పద్యం ..'

పీరియడ్ అయిపోయింది అయిదుగురు కమలాకర్‌లూ ముసిముసించారు.

* * * *

ఆరోజు రాత్రి—

పదకొండు గంటలవేళ—

ఆ వీథి నిర్మానుష్యంగా ఉంది. మునిసిపాలిటీ దీపాలు మౌనంగా వెలుగుతున్నాయి మూడో వీధి నుండి గస్తీవాడి 'హెరా ఉషార్' బలహీనంగా వినిపిస్తూవుంది . . . ఉండుండి వీస్తున్న గాలికి ఒక ఎంగిలాకు ఎగురుకుంటూ పోతూంది . ..

హఠాత్తుగా ఆవీథి మలుపు తిరిగాడు ఒక వ్యక్తి .... ఇటూ అటూ చూశాడు . . . వీథిలోకి నడిచాడు .... జాగ్రత్తగా అడుగుమీద అడుగు వేయసాగాడు.... అతడి రబ్బర్‌బూట్లు తారురోడ్డుమీద మెత్తగా పడుతున్నాయి .... వో దీపస్తంభాన్ని ఆనుకుని నిలబడ్డాడు . . అతడి బట్టతలమీద ఆ దీపం వెలుతురు, పగిలిన గాజుముక్కలా మెరిసింది కోటుజేబునుండి రుమాలుతీసి మొహం తుడుచుకున్నా డతడు—

అతడి కళ్ళల్లో నీడలు వెలిగాయి—రోడ్డు నిటూ అటూ చూశాడు ... ఎదుటి వరసలో దీపస్తంభా న్నానుకునివున్న పసుపుమేడ నొకసారి పరికించాడు .. ఆ మేడపై అంతస్తు కిటికీమీద అతడి దృష్టి ఆనింది.

కుక్క భౌమంది.

అతడి పంచప్రాణాలూ తారు మన్నాయి.

అబ్బే .... అది కుక్క కాదు ! తన గొంతులో నుండి తనకు తెలియకనే వచ్చిన వింత శబ్దం . .. ఎంత వైపరీత్యం ! అతడు నవ్వబోయాడు. పెదవులు వికృతంగా ముడుచుకు పోయాయి.

తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది

నవ సుమ సమ సౌందర్యం



వసంత వన కుసుమంబులు మందయాన అందానికి సుందర కానుక సిగ దురిమిన మధుర సువాసిత విరులు మరులు గొలిపే మగువ సొబగును యినుమడింపవే !
వసంత నవసుమ సమ పరిమళం-హిమ పూరిత కుందసదృశ నిర్మలం - లక్మే టాల్కమ్ పౌడర్ అల దినదా మేనెల్లా పర్వశోభితం ! స్నానానంతరం లక్మే టాల్కమ్ పౌడర్ శరీరమంతటా రాసు కొని రోజల్లా చల్లగాను ఉత్సాహంతో హాయిగాను ఉండగలరు.

సౌందర్యకర
హిమబిందువు

లక్మే

లక్మే ఒక టాటా ప్రోత్సాహితము

LKY-11T-TEL

వాణీ నిలయం

అఖరిసారిగా రోడ్డుని తేరిపార జూశాడు గబ గబా ఆ పసుపుమేడ ప్రక్కనున్న దీపస్తంభాన్ని చేరు కున్నాడు. పంట్లాన్ని పైకి మడిచాడు. దీపస్తం భాన్ని కాళ్లతోను, చేతులతోను గట్టిగా పట్టు కుని త్వరత్వరగా పైకెగ్రబాకాడు. కిటికీ ప్రక్కకు చేరాడు. వెచ్చగా ఉన్న దీపపు డిప్పమీద వో పాదం ఆనించి, ఇంకో పాదాన్ని కిటికీమీద ఉంచాడు.

అమ్మయ్య .... వాల్గడుగుల ఎత్తున్న ఆ కిటికీకి ఒకేవూచ అడ్డంగా ఉంది ! .... దిక్కులేనివారికి దేవుడే ....

"పారావుషార్ !"—ఈ వీథిలోకి వచ్చాడు గస్తీవాడు.

గభుక్కున వంగి కిటికీలోకి దూరి గదిలోకి దూకేశాడు ఆ వ్యక్తి.

ధప్పుమని చప్పుడయింది.

ఉలిక్కిపడి లేచారు కుమారస్వామి. మంచం ప్రక్కనే ఉన్న లైటు స్విచ్చి నొక్కారు.

కిటికీకి అతుక్కొనిపోయి, వణుకుతూ నిల్చున్న ఆ కోటు అసామీని చూసి ఏదో కేక వెయ్యబోయారు.

ఆ వ్యక్తి రివ్వున వచ్చి ఆయన పాదాలమీద పడ్డాడు ... " సార్ ! సార్ ! .... అరవకండి .... నన్ను కాపాడండి .... నేను దొంగనుకాను .... నేను దొంగను కాను .... " అని రొప్పుతూ లేచి నిల్చొ న్నాడు. కుమారస్వామిగారి కళ్ళు ఆశ్చర్యపడ్డాయి. ఈ నాటకం ఘోషకు మంచంకింద పడుకొన్న నల్లపిల్లి లేచింది. అరుస్తూ కుమారస్వామిగారి పాదాలకు ప్రదక్షిణం చేయసాగింది.

వెక్కెక్కి వదులు చేసుకున్నాడు కోటు మనిషి .... గొంతు సర్దుకున్నాడు.

"నన్ను క్షమించండి .... నాకు మీరు తప్ప దిక్కెవరూ లేరు .. నామాట నమ్మండి .... మా అబ్బాయికి మీ బళ్లో నాలుగో ఫారంలో సీటు కావాలి ... మిమ్మల్ని పగటివేళ బడిలో కలుసుకుందామని మూడు వారాలనుండి విశ్వప్రయత్నం చేశాను. మీ ప్యూను వెంకయ్య యమకింకరుడిలా అడ్డుపడ్డాడు. వోడి పోయాను ... మిమ్మల్ని చూచి మాట్లాడ్డానికి వేరే దారి కానక ఇలా రాత్రివేళ గోడ ఎక్కి రావలసి వచ్చింది .... ఇది నిజం .... ఇహ మీరేం చేసినా మీ యిష్టం .... నా అదృష్టం .... " అని నమస్కరించాడు ఆ వ్యక్తి ....

నల్లపిల్లి అరుపు ఎక్కువయింది.

"కమలా ! కాసేపు వూర్కో .... " అని దానిని గదమాయించారు కుమారస్వామి. ఇటు తిరిగారు— "మీరా కుర్చీలో కూర్చోండి! కాసిని మంచినీళ్ళు కావాలా ?"—

—ఆ సౌధంబులోనే, వో మూల గదిలో నిద్రపోతున్న కాశీపతి మానసరోవరం నిండా కమలాలు విరిశాయి. ★